తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
సోమవారం
24 నవంబర్ 2025
Follow :








# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

పెద్దేముల్, నవంబరు 23(జనంసాక్షి): రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని కోట్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య, వైస్ చైర్మన్ నారాయణ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని మంబాపూర్ గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో తమ ధాన్యాన్ని విక్రయించాలని తెలిపారు. గ్రేడ్ వన్ వడ్లకు 2389 సన్న వడ్లకు అదనంగా 500 బోనస్ ఇస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు డీసీఎంఎస్ మేనేజర్ సలాం, మండల పార్టీ అధ్యక్షుడు కొండాపురం గోపాల్, మాజీ కోఆప్షన్ సభ్యుడు నసిర్, లాల్ రెడ్డి, కచ్చి, వహీద్, విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు

# డ్రాగ్స్‌ను అరికట్టాలి

## విద్యార్థులకు ఫోన్లు ఇవ్వొద్దు : సీఐ వెంకటేశ్వర్లు

**మహేశ్వరం, నవంబర్ 23 (జనంసాక్షి):** డ్రాగ్స్ ను అరికట్టాల్సిన బాధ్యత యువతరం మీదనే ఉందని మహేశ్వరం సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం రాత్రి మహేశ్వరం మండలం తుమ్మలూరు యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో యువత - భవిత కార్యక్రమం ద్వారా విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ...తల్లిదండ్రులు పిల్లలకు సెల్ ఫోన్లు ఇవ్వొద్దన్నారు. తల్లిదండ్రులు ప్రతిరోజు పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జీవితంలో విద్యార్థి దశ కీలకమైందన్నారు.యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో వ్యక్తిత్వ వికాస నిపుణుడు సేవక్ కుమార్,ఎస్ఐ రాఘవేంద్ర, గ్రామస్థులు, యువకులు పాల్గొన్నారు.

### టిజివో ప్రధాన కార్యదర్శి రేస్‌లో

# నగర అధ్యక్షులు వెంకట్ గండూరి

## బిసి వ్యక్తికే అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి

**హైదరాబాద్ సిటీ, నవంబర్ 23(జనంసాక్షి):** టీజీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బీసీ వర్గానికి చెందిన నగర శాఖ అధ్యక్షుడు గండూరి వెంకట్ కే అవకాశం కల్పించాలని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు కు పలువురు విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు ఇటీవల జరిగిన టీజీవో నగర శాఖ కార్యవర్గ సమావేశంలో ఈ అంశాన్ని ఏకగ్రీవంగా తీర్మానించి ప్రతిని రాష్ట్ర అధ్యక్షుని పరిశీలనకు పంపించారు.ఈ సందర్భంగా గండూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. సుమారు 14 సంవత్సరాలుగా టీజీఓ సంఘం , నగర శాఖ అభివృద్ధికి పాటుపడుతున్న తనను కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించేందుకు చూడాలని సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేయడం సంతోషంగా ఉందన్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన తనకు ఆ బాధ్యత అప్పగిస్తే సమర్ధవంతంగా నిర్వహిస్తానని అన్నారు. తనపై నమ్మకం ఉంచి తన పేరును ప్రతిపాదించిన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తన పేరును రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవికి పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.




# చేవెళ్ల మండలంలో సర్పంచ్ల రిజర్వేషన్లు జాబితా

**చేవెళ్ల, నవంబరు 23 (జనంసాక్షి) :** చేవెళ్ల మండలంలో మొత్తం 25 గ్రామ పంచాయతీలకుగాను రిజర్వేషన్లు ప్రకటించారు.ఇందులో ఎస్సీలకు ఆరు స్థానాలు కాగా ముగ్గురు మహిళ, ముగ్గురు పురుషుల కేటాయించారు. బీసీకు 6 స్థానాలు కాగా ఇందులో ముగ్గురు మహిళలు, ముగ్గురు పురుషులు ఉన్నారు. మిగిలి 13న జనరల్ స్థానాలు ఇందులో 6 స్థానాలు మహిళకు, మరో 7 స్థానాలు పురుషులకు కేటాయించారు. ఎస్సీ రిజర్వేషన్లు అల్లవాడ (ఎస్సీ మహిళ), కుమ్మెర (ఎస్సీ మహిళ), ఖానాపూర్ (ఎస్సీ మహిళ), న్యాలట (ఎస్సీ జనరల్), అంతారం (ఎస్సీ జనరల్), నాంచేరి (ఎస్సీ జనరల్). అలాగే బీసీ రిజర్వేషన్లు హస్తేపూర్ (బీసీ మహిళ), ఆలూరు (బీసీ మహిళ), బస్తేపూర్ (బీసీ మహిళ), కమ్మెట (బీసీ జనరల్, ముడిమ్యాల్ (బీసీ జనరల్), గొల్లపల్లి (బీసీ జనరల్), గుండాల (జనరల్), చన్వల్లి (జనరల్), తంగడపల్లి (జనరల్), దేవరంపల్లి (జరల్ మహిళ), ఎనికేపల్లి (జనరల్ మహిళ), గొల్లగూడ (జనరల్ మహిళ), మిరాగూడ (మహిళ), రావులపల్లి (జనరల్), తల్లారం (జనరల్ మహిళ), ఈర్లపల్లి (జనరల్ మహిళ), కౌకుంట్ల (జనరల్), సిం గప్పగూడ (జనరల్), రేగడిఘనాపూర్ (జనరల్ మహిళ) రిజర్వేషన్లు అధికారులు అధికారికంగా ప్రకటించారు.



## జిల్లా డిసిసి అధ్యక్షులు దారాసింగ్ జాదవ్‌కు ఘనంగా సన్మానం

తాండూరు నవంబర్ 23(జనంసాక్షి) జిల్లా డిసిసి అధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన దారాసింగ్ జాదవ్ ని ఆదివారం పట్టణంలో ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా తాండూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్ నాయకులతో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు.మరెన్నో ఉత్తమ పదవులు సాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ లింగదల్లి రవికుమార్, సీనియర్ నాయకులు కోర్వార్ నగేష్, యువనాయకులు శ్రీకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## రాకొండలో ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



**దోమ నవంబర్ 23 జనం సాక్షి :** ఆదివారంనాడు దోమ మండల పరిధిలోని రాకొండ గ్రామంలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టీ.రామ్మోహన్ రెడ్డి ఆదే శానుసారంగా మహిళా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ రాజ్యం ఇందిరమ్మ చీరలు మహిళా సంఘాల గ్రూప్ సభ్యులకు పంపిణీ చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందంటే తప్పకుండా కార్యక్రమాలు చేసి చూపెడుతుంది మహిళలు ఇందిరమ్మ చీరలు చూసి చాలా చక్కగా బాగా ఉన్నాయి అని తెలుపుకుంటూ ఆనందంతో ఉన్నారు.ఇటువంటి మంచి కార్యక్రమాలు చేస్తున్నటువంటి కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కి ప్రత్యేకంగా మహిళా సంఘాల సభ్యులు మహిళలు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు చాపల వెంకటయ్య, చాపల లక్ష్మయ్య, రాకుండ గ్రామ కమిటీ అధ్యక్షులు మజ్జిగ వెంకటయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొత్త చంద్రయ్య, చాపల శ్రీనివాస్, కొత్త అంజలయ్య, పి.వెంకటయ్య, బుక్ కీపర్ కొత్త వెంకటయ్య, మహిళా సంఘాల సభ్యురాలు తదితరులు పాల్గొనడం జరిగింది.





# ఘనంగా ఆర్ఎస్పి ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు

- రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్

**తలకొండపల్లి నవంబర్ 23(జనంసాక్షి):** బడుగు బలహీన వర్గాల విద్యార్థుల జీవితాలను గొప్పగా తీర్చిదిద్దే సంకల్పంతో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఐపీఎస్ పదవిని త్యాగం చేసి గురుకులాల సెక్రటరీగా బాధ్యతలను స్వీకరించి ఎందరో విద్యార్థుల జీవితాలను ఉన్నత శిఖరాలకు చేర్చిన గొప్ప మానవత వాది అని రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ అన్నారు. ఆదివారం తలకొండపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని బారాస నాయకులతో కలిసి కేకును కోసి ఘనంగా జన్మదినాన్ని నిర్వహించి,జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఆర్.ఎస్.పి జన్మదినం సందర్భంగా ఉప్పల వెంకటేష్ పేద మహిళలకు పండ్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ.. సుప్రీం స్వేరో సంస్థను స్థాపించి ఎంతోమంది పేద విద్యార్థులకు విద్యను చేరువ చేసిన గొప్ప మహానుభావుడు మాజీ ఐపీఎస్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అని పేర్కొన్నారు.వారిని స్ఫూర్తి తీసుకొని బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చక్కగా చదువుకొని ప్రయోజకులు కావాలని కోరారు.ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించి పేద ప్రజలకు మరింత ఉన్నతమైన సేవలను అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ,మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య,బండగల్ల చందు,సింగల్ విండో డైరెక్టర్ కటికల శేఖర్ యాదవ్,ఇమ్రాన్,కోర్ర కృష్ణ, సంపత్, విజయ్, బుచ్చిబాబు, పోతుగంటి మల్లేష్, పాండు, బీఆర్ఎస్ నాయకులు ,యువకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# అమ్దాపూర్‌లో అయ్యప్ప మహా పడిపూజ

- స్వామి శరణం అయ్యప్ప శరణం నామస్మరణతో మారుమోగిన అయ్యప్ప మహా పడిపూజ



**మొయినాబాద్ నవంబరు 23 (జనంసాక్షి) :** స్వామి శరణం అయ్యప్ప శరణం శరణం శరణం అయ్యప్ప అంటూ అమ్దాపూర్ గ్రామంలో అయ్యప్ప సామి మహా పడిపూజ మరుమోగింది. ఆదివారము మండల పరిధిలోని అమ్దాపూర్ గ్రామానికి చెందిన మడి మహిపాల్ రెడ్డి గంటస్వామి అయ్యప్పస్వామి మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగ అమ్దాపూర్ గ్రామానికి చెందిన కళ్యాణం రవీందర్ రెడ్డి, గొల్లపల్లి మహిపాల్ రెడ్డి గురు స్వామిలు అయ్యప్ప మహా పడిపూజ ముందుగా గణపతి హెూమము గణపతి పూజ కుమారస్వామి పూజ నిర్వహించి అయ్యప్ప స్వామికి పూలు పండ్లు నూతన వస్త్రాలు నైవేద్యం సమర్పించి మా మంగళహారతిని సమర్పించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి మా పడిపూజ అయ్యప్ప నామ స్మరణతో మార్మోగింది. చుట్టుపక్కల గ్రామాల నుంచి అయ్యప్ప స్వాములు పాల్గొని అయ్యప్ప భక్తి పాటలతో భజనలు నిర్వహించారు. దీంతో గ్రామంలో అయ్యప్ప నామస్మరణం తో భక్తులు ఎంతో ఆనందంతో తిలకించారు. అనంతరం స్వామివారి దర్శనం భక్తులందరికీ తీర్థ ప్రసాదములు అన్న ప్రసాదములు సమర్పించారు. ఈ సందర్భంగా అమ్దాపూర్ గ్రామంలో అయ్యప్ప భక్తుల సందడి నెలకొన్నది. భజన మండలి వేముల శ్రీనివాస్ గౌడ్ తన అయ్యప్ప పాటలతో భక్తలందరినీ ఆచార్యపరిచాడు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు రమేష్ చిరంజీవి రామ్మోహన్ రెడ్డి విక్రమ్ రెడ్డి కుమ్మరి కృష్ణ శ్రీనివాస్ రెడ్డి పెద్దలు బల్వంత్ రెడ్డి పాల్గొనారు.

## శ్రీ పుట్టపర్తి సాయిబాబా 100వ జయంతి వేడుకలు



**కొడంగల్ నవంబర్ 23 (జనం సాక్షి)** శ్రీ పుట్టపర్తి సాయిబాబా 100వ జయంతి ఉత్సవాలు కొడంగల్ పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి హాజరయ్యారు. కొడంగల్ మున్సిపల్ రెండో వార్డు తాజా మాజీ కౌన్సిలర్ ఆర్. మధుసూదన్ యాదవ్ మరియు కొడంగల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వాణిశ్రీ యాదవ్ గారి నివాసంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ, రాహుల్ యాదవ్, కోట్ల యాదగిరి, వాడిచర్ల శ్రీనివాస్ గౌడ్, కోట్ల మైపాల్ ముదిరాజ్, లగచెర్ల సురేష్ ముదిరాజ్, మెట్లకుంట రవిగౌడ్, ఎనికేపల్లి రవీందర్ గౌడ్, తోక ఆశప్ప, శ్రీనివాస్ నాయక్, బండి గోపాల్, నస్కాన్‌పల్లి చంద్రప్ప, సాయి రెడ్డి, రవీంద్ర చారీ, రవీందర్ గౌడ్, శివారెడ్డి, విగ్నేష్, అమ్మీభాయి, అక్షిత తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాల విద్యార్థుల వనభోజన కార్యక్రమం



**కొడంగల్ ,నవంబర్ 23(జనం సాక్షి):** కొడంగల్ పట్టణంలోని మునిసిపల్ పార్కు లో నేడు ప్రభుత్వ ఎస్సీ బాలురు మరియు బాలికల వసతి గృహాల విద్యార్థులు వనభోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. పచ్చని ప్రకృతి మధ్య విద్యార్థుల ఆటలు, పాటలు, వినోద కార్యక్రమాలతో ఆనందంగా గడిపారు. విద్యార్థులకు భోజనం మరియు అవసరమైన అన్ని వసతులు కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎస్ సిడివో పాండు , వసతి గృహ సంక్షేమ అధికారులు హనుమంత్ రెడ్డి, వరలక్ష్మి, అలాగే సిబ్బంది పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు.

## అల్ పార్టీ నాయకుల మధ్య లాటరీ ద్వారా రిజర్వేషన్ ఖరారు.


**జిల్లేడు చౌదరిగూడ (జనం సాక్షి) :** తెలంగాణా ప్రభుత్వం సర్పంచ్ ఎన్నికలకు కాసరత్తు చేసింది ఇందులో భాగంగా ఆదివారం నాడు జిల్లేడు చౌదరిగూడ ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆల్ పార్టీ నాయకుల సమావేశం జరిపి గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి వార్డు సభ్యుల (స్త్రీ/పు) రిజర్వేషన్ అవసరమైన చోట లాటరీ ద్వారా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి హనుమంతు రెడ్డి. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చలివేంద్ర పల్లి రాజు. జనరల్ సెక్రెటరీ ప్రమోద్ కుమార్. బిజెపి అధ్యక్షులు రాజు. బిఎస్పి అధ్యక్షులు చెన్నయ్య. సిపిఐ సిపిఎం నాయకులు ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం



**కేశంపేట్, నవంబర్ 23( జనం సాక్షి ) :** మండల పరిధిలోని కొనాయపల్లి గ్రామానికి చెందిన గుండెమోని జంగమ్మ మృతి చెందింది. విషయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న మాజీ జడ్పిటిసి తాంద్ర విశాల శ్రావణ్ రెడ్డి మృతురాలి కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కర్రెడ్ల నరసింహారెడ్డి, సోప్పరి జంగయ్య , గ్యార సురేష్, రాములు, యాదయ్య, అర్జున్, నర్సింహా, శంకర్ పాల్గొన్నారు.

## నూతన డీసీసీ అధ్యక్షుడు వజ్రెష్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులు.



**శామీర్ పేట్ ( జనం సాక్షి):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన తోటకూర వజ్రేష్ యాదవ్ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా నాయకులు కలిసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆర్టీఏ మెంబర్,తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి ,మున్సిపల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాజబోయిన శ్రీనివాస్ యాదవ్ ,జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి వజ్జల శేశాంత్ ,మేడ్చల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కత్తి రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభ కార్యక్రమాలో పాల్గొన్న బిఎస్ఆర్



**తాండూరు నవంబర్ 23(జనంసాక్షి)** ఆత్మీయులు, సన్నిహితుల ఆహ్వానం మేరకు తాండూర్,పరిగి నియోజకవర్గల లో జరిగిన పలు శుభ కార్యక్రమాలలో ఆర్బిఓఎల్ సీఈవో బుయ్యని శ్రీనివాస్ రెడ్డి పాల్గొని శుభాభివందనాలు తెలిపాం^ు.ఈ సందర్భంగా ఆర్బిఓఎల్ సీఈవో బుయ్యని శ్రీనివాస్ రెడ్డిని శాలువాతో సన్మానించారు. ఆయా శుభ కార్యక్రమాల్లో కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## బివిజి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి ఆర్థిక చేయుత



**తాండూరు నవంబర్ 23(జనంసాక్షి) :** బీవిజి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ సంపత్ కుమార్ మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఆదివారం యాలాల మండలం దేవనూర్ గ్రామానికి చెందిన మేస్త్రి మొగులప్ప మృతి చెందారు. ఈ విషయం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో వెంటనే స్పందించిన డాక్టర్ సంపత్ కుమార్ మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేశారు. మృతుడు మొగులప్పకు ముగ్గురు కూతుర్లు ఉన్నారు.

## పేదింటి ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సాయం



**కేశంపేట, నవంబర్ 23 ( జనం సాక్షి) :** మండల పరిధిలోని చింతకుంటపల్లి గ్రామానికి చెందిన నాగ పోగు సిద్దయ్య కుమార్తె పల్లవి వివాహం ఆదివారం జరిగింది. గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లు శ్రీధర్ రెడ్డి 5 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని గ్రామస్తుల ద్వారా వధువు కుటుంబ సభ్యులకు అందజేశారు . గ్రామంలో నిరుపేద ఆడబిడ్డల పెళ్లిళ్లకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం డి అంజత్ ఖాన్, నాగ పోగు రమేష్ పాల్గొన్నారు.

## నూతన వదువరులను ఆశీర్వదించచన డాక్టర్ సంపంత్ కుమార్



**తాండూరు నవంబర్ 23(జనంసాక్షి)** తాండూర్‌లో జరిగిన పలు శుభకార్యాలలో తాండూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు బీవీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ సంపత్ కుమార్ పాల్గొన్నారు. నూతన వదువరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ రాజకీయ నాయకులు కర్ణం పురుషోత్తం ,తాండూర్ బిఆర్ ఎస్ సీనియర్ నాయకులు పట్లోళ్ల నర్సిములు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ లింగదల్లి రవి కుమార్, యువ నాయకుడు శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.